## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

- 8 మంది మృతి..
- మరో ఏడుగురికి గాయాలు
- ఘటనపై విచారం వ్యక్తంచేసిన కేంద్ర మంత్రి గడ్కరీ



05


# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శుక్రవారం 24, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :298 | పేజీలు :05




## సమ్మక్క సారక్కలా పనిచేస్తాం..

- ఉమ్మ డి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తాం
- మెరుగైన సేవల కోసమే కొత్త మండలాలు
- మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- ఉనికిలోకి మల్లంపల్లి జేడీ మండలం
- తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

04

# క్యాడర్‌లో అసంతృప్తి !

### కాంగ్రెస్‌లో గ్రామసభల చిచ్చు

- పదేండ్లు జెండా మోసినా ఫలితమేది ?
- నిబంధనలు సరే.. పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపేదీ ?
- ఇట్లయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టమే..
- ప్రభుత్వ తీరుపై హస్తం నేతలు, కార్యకర్తల ఆగ్రహం
- పలుచోట్ల ఎమ్మె ల్యేల నిలదీత
- గరంగరంగా ముగిసిన గ్రామసభలు

02

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయబోయే 4 పథకాల కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతున్నాయి. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని సర్కార్ చెప్తున్నప్పటికీ పార్టీ పరంగా క్యాడర్ తీవ్ర అసంతృప్తికి లోనవుతోంది. పదేండ్లు ప్రతిపక్షంలో ఉండి అనేక కష్టాలు, నష్టాలు భరించి పార్టీ జెండా మోశామని.. తీరా అధికారంలోకి వచ్చాక మేలు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, రైతుభరోసా పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక అసలు ఏ ప్రాతిపదికన చేపడుతున్నారో తెలియడంలేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం పనిచేసిన వారికి కనీసం రేషన్‌కార్డు కూడా ఇప్పించుకోలేని పరిస్థితి నెలకొన్నదని లోకల్ లీడర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతామని మదనపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట నెలకొన్న ఈ పరిస్థితి ఎటు దారి తీస్తుందోనన్న ఆందోళన చెందుతున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



## అమ్మాయిలకు భద్రత కరువైంది

- వయసుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలు
- ఆడ పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి
- జాతీయ బాలికా దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ

04




## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి
- ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి

04



## కీలకపత్రాలు సీజ్


- దిల్ రాజు ఇంట్లో ముగిసిన ఐటీ సోదాలు
- ఇల్లు, కార్యాలయంలో ముఖ్యమైన డాక్యుమెంట్లు స్వాధీనం

05



అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# క్యాడర్‌లో అసంతృప్తి !



- కాంగ్రెస్‌లో గ్రామసభల చిచ్చు
- పదేండ్లు జెండా మోసినా ఫలితమేది ?
- నిబంధనలు సరే.. పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపేదీ ?
- ఇట్లయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టమే..
- ప్రభుత్వ తీరుపై హస్తం నేతలు, కార్యకర్తల ఆగ్రహం
- పలుచోట్ల ఎమ్మెల్యేల నిలదీత
- గరంగరంగా ముగిసిన గ్రామసభలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయబోయే 4 పథకాల కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతున్నాయి. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని సర్కార్ చెప్తున్నప్పటికీ పార్టీ పరంగా క్యాడర్ తీవ్ర అసంతృప్తికి లోనవుతోంది. పదేండ్లు ప్రతిపక్షంలో ఉండి అనేక కష్టాలు, నష్టాలు భరించి పార్టీ జెండా మోశామని.. తీరా అధికారంలోకి వచ్చాక మేలు జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు, రైతుభరోసా పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక అసలు ఏ ప్రాతిపదికన చేపడుతున్నారో తెలియడంలేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం పని చేసిన వారికి కనీసం రేషన్‌కార్డు కూడా ఇప్పించుకోలేని పరిస్థితి నెలకొన్నదని లోకల్ లీడర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతామని మదనపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట నెలకొన్న ఈ పరిస్థితి ఎటు దారి తీస్తుందోనన్న ఆందోళన చెందుతున్నారు.

## ఎమ్మెల్యేలకు సెగ..

గ్రామసభల సెగ ఎమ్మెల్యేలను తాకుతోంది. గ్రామసభలు ఎందుకు పెడుతున్నరు ? మళ్లీమళ్లీ దరఖాస్తులు ఎందుకు తీసుకుంటున్నరు ? అంటూ ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ప్రజాపాలనలో దరఖాస్తులు, కుటుంబ సర్వేలో తీసుకున్న వివరాలు ఏమయ్యాయంటూ పలుచోట్ల స్థానిక ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. సభలు, దరఖాస్తుల పేరుతో రచ్చకు తెరతీశారంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇదంతా తమ కొంప ముంచేందుకేనంటూ అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. పథకాలిచ్చి ప్రయోజనం పొందాల్సింది పోయి, వ్యతిరేకత మూటగట్టు కుంటున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతో త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై ఈ ప్రభావం పడటం పక్కా అని ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తులు, వడపోతలతో సొంత పార్టీ కార్యకర్తలకు కూడా న్యాయం జరగడంలేదని హస్తంనేతలు వాపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి, మహబూబాబాద్, డోర్నకల్‌తోపాటు పలు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఎమ్మెల్యేలకు క్యాడర్ నుంచి చేదు అనుభవం ఎదురైంది.

## ముగిసిన గ్రామ సభలు

నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభలు నేటితో ముగిశాయి. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారులను గుర్తించేందుకు 21వ తేదీ నుంచి 24వ తేదీ (శుక్రవారం) వరకు గ్రామ సభలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు చోట్ల గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. తమ పేర్లు లిస్టులో లేవని లబ్ధిదారులు నిలదీయడంతో అధికారులు సమాధానం ఇవ్వలేక సభలను అర్ధాంతరంగా నిలిపివేసి వెళ్లిపోయారు. ఈక్రమంలోనే లబ్దిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ప్రజల నుంచి కొత్తగా దరఖాస్తులు స్వీకరించారు. గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు. అనంతరం.. ఈ 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఈ నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించనుంది.

# మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు

## భూపాలపల్లి ఆర్టీవో సద్దాని

అక్షర దర్బార్, మహాదేవపూర్ : రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని సూరారం జిల్లా పరిషత్ పాఠశాలలో భూపాలపల్లి ఆర్టీవో సమ్మాని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అందులో ముఖ్యంగా రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అధిక స్పీడు, ఓవర్ టేక్, హెల్మెట్ లేకుం డా వాహనాలను నడపడం, సీటు బెల్ట్ పెట్టుకోకుండా ర్యాష్ డ్రైవిం గ్ చేయడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం పురుషోత్తం రెడ్డి, అసిస్టెంట్ ఎంవీఐ సుందర్ లాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీవో సద్దాని

# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

అక్షర దర్బార్,తొర్రూరు : పట్టణ కేంద్రానికి చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు రేవూరి నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, శుక్రవారం వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. అదేవిధంగా తొర్రూరు మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం వెంకన్న కుమారుడు బొల్లం నవీన్ ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగరలో..

పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండి మల్లేశం మాతృమూర్తి ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్ రావు

# గ్రామసభ.. గందరగోళం

- అధికారుల తీరుపై మండిపడ్డ ప్రజలు
- ప్రజలకు వివరణ ఇవ్వకుండానే వెనుతిరిగిన వైనం



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అక్షర దర్బార్,మహాదేవపూర్ : అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూర్చాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు అధికారుల అలసత్వంతో అర్హులకు మొండి చేయి.. అనర్హులకు అందలం ఎక్కించిన అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కంగుతిన్న అధికారులు ప్రజల ప్రశ్నలకు వివరణ ఇవ్వకుండానే గ్రామ సభ నుండి వెను తిరగడం గమనార్హం. మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభ గందరగోళంగా మారింది. అధికారులు అర్హుల వివరాలను చదివి వినిపించగా, అర్హులకు కాకుండా అనర్హులకు అధిక శాతం పేర్లు రావడంతో ప్రజలు అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు గ్రామసభ నుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. కాగా, మహాదేవపూర్ గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఉన్న డీఎల్పీఓ వీరభద్రం కనీస వసతులు కల్పించకుండా గ్రామసభ నిర్వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, మండల వ్యవసాయ అధికారి సుప్రజ, ఏపీవో రమేష్ఎస్సై పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజ్

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ రాజ్


అక్షర దర్బార్, నర్సంపేట : విద్యార్థినులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని బాలాజీ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజు మాట్లాడుతూ బాలికల అభివృద్ధికి అవరోధాలైన భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, నిరక్షరాస్యతను రూపుమాపటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ అధ్యాపకులు రవీందర్, మధు, రాజకుమార్, సురేష్, ప్రవీణ్, కిషోర్, విద్యార్థినులు భవ్య శ్రీ, రాధిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# నన్ను ఏమన్నా పర్వాలేదు..

- ప్రజలకు అన్యాయం చేస్తే మాత్రం ఊరుకోను..
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల ప్రజల కోసం నన్ను బచ్చాగాడన్న.. లుచ్చగాడన్న పడతాను కానీ పరకాల ప్రజలకు అన్యాయం చేస్తే మాత్రం ఊరుకునే సమస్యే లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పరకాల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేండ్లు ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సిన వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకుందని, ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు పడతారు..కష్టపడతారు కానీ కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నేతలు..కార్యకర్తలే ఆ ప్రభుత్వానికి ఎదురు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ప్రజాపాలనలో డెబ్బై ఆరు ప్రశ్నలతో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఇప్పుడేమో మళ్లీ గ్రామసభల పేరుతో మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు గ్రామాల్లో ఎదురు తిరుగుతున్నారని అన్నారు.. ప్రస్తుత ఎమ్మెల్యే కు దమ్ముంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మీలో లంచాలు.. రేషన్ కార్డుల మంజూరు కోసం లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పదేండ్ల పాలనలో నేను కానీ నా పార్టీ నేతలు కానీ పైసలు తీసుకోలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకుల అవినీతి ఇప్పటితో ఆగకపోతే ఆధారాలతో మీడియాకు అందచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేముల రమేష్

# బీఆర్ఎస్ నాయకులది అనవసర రాద్ధాంతం

## -గంగిరేణిగూడెం కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల రమేష్

అక్షర దర్బార్,శాయంపేట : ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బిఆర్ఎస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నరని గంగిరేణిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల నుంచి ఏనాడు గ్రామసభలు పెట్టని బీఆర్ఎస్ నాయకులు నేడు గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తున్నాం కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని గ్రామసభల్లోని అర్హులను గుర్తిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ డైరెక్టర్ శానం కుమారస్వామి,దొంగరి శ్రవణ్,కత్తుల లక్ష్మణ్,బానోత్ సుమన్ ,మాలోత్ శంకర్ ,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ..

అక్షర దర్బార్, నర్సంపేట : బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్ తల్లి రేసు నర్సమ్మ ఇటీవల మరణించగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ నియోజకవర్గ నాయకులతో కలిసి శుక్రవారం నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు.వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామ చందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడీ మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ శివాంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు


పరామర్శిస్తున్న బీజేపీ నేతలు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్



దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్ పర్సన్, కమిషనర్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 9, 10, 11, 21 వార్డులలో స్థానిక మాదారం ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, కమిషనర్ సుష్మ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అర్హత కలిగిన ప్రతి వ్యక్తి దరఖాస్తులను పరకాల మున్సిపల్ కార్యాలయంలో అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, పోరండ్ల సంతోష్, తాహసిల్దార్ వెంకట భాస్కర్, కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డ్రైవర్స్ డే


కేక్ కట్ చేస్తున్న డిపో మేనేజన్ ప్రసూన లక్ష్మీ

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే వేడుకలను శుక్రవారం డ్రైవర్లతో కలిసి డిపో మేనేజర్ ఘనంగా నిర్వహించారు. డిపో ఆవరణలో మేనేజర్ ప్రసూన లక్ష్మీ డ్రైవర్లకు గులాబీ పూలు, అరటిపండ్లు అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులతో డ్రైవర్లకు గులాబీ పూలు అందించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మరియు డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ప్రభాకర్, సూపర్ వైజర్లు,సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి,ఆఫీస్ స్టాఫ్, ఉద్యోగులు వెంకటేశ్వర్లు, బండి బాబు, రవీందర్, శశిధర్, సాంబయ్య పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

# సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

అక్షర దర్బార్, తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సోమయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నర్సింహారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ వెలికట్ట గ్రామ అధ్యక్షులు ప్రతికంఠం దేవేందర్ రాజు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బందు సంజీవ, కాంగ్రెస్ నాయకులు దేశగాని బిక్షపతి, డాక్టర్ వెంకన్న, భోగ కమలాకర్, బంధు వెంకన్న, జాటోత్ రాంలాల్, బందు రవీందర్, శంకర్, యాకు నాయక్, జాటోత్ శీను, దీకొండ సమ్మయ్య, కొమ్ము యాకయ్య, సుధాకర్, సోమయ్య, రమేష్, వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

## నర్సంపేట 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట : అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి,చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కౌన్సిలర్ లక్ష్మీరామానందం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రులు సురేఖ, సీతక్క

# సమ్మక్క సారక్కలా పనిచేస్తాం..

- ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తాం
- మెరుగైన సేవల కోసమే కొత్త మండలాలు
- మంత్రులు కొండా సురేఖ, సీతక్క
- ఉనికిలోకి మల్లంపల్లి జేడీ మండలం
- తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాతో ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికి సమ్మక్క – సారలమ్మలా కలిసి పనిచేస్తామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క అన్నారు. నూతనంగా ఆవిర్భవించిన మల్లంపల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈసందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలంగా ఏర్పాటు చేశారని అన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామీ అన్నారు. రానున్న రోజుల్లో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన మండల పరిధిలోని భూములకు సంబంధించిన విషయంలో కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు పట్టాలను చేస్తామని అన్నారు. మార్కెట్ యార్డ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్ ను కోరారు. గత ప్రభుత్వం సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడీ మండలంగా నామకరణం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బలరాంనాయక్, కలెక్టర్ దివాకర్, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్రావు, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీవో వెంకటేష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ..

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలో బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన షేక్ రహీం కుటుంబాన్ని, బెంగళూరులో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలోబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, అలీమ్ ఖాన్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: పురుషులతో మహిళలు అన్ని రంగాల్లో సమానంగా దూసుకెళ్తున్న ఈ సమాజంలో మహిళలు తమ పట్ల తాము ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి ఆధ్వర్యంలో జరిగిన భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు , జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రవీణ్యతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలను వంటింటికే పరిమితం చేసే భావనను తొలగించి బాల్య వయస్సు నుంచే బాలికలు అన్నింటిలో రాణించగలరనే నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. వరంగల్ జిల్లా అంటే రాణి రుద్రమదేవి పౌరుషం, పోరాట పటిమకి నిదర్శనం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి కిందిస్థాయి వరకు ప్రధాన పదవి బాధ్యతల్లో మహిళలే ఉన్నారని, రాజకీయంగా కూడా జిల్లాలో మహిళలే అధికమని గుర్తు చేశారు. ప్రపంచంలో కల్మష్మం లేని ప్రేమ కేవలం అమ్మ దగ్గరే ఉంటుందని మానవ సృష్టిలో మహిళలే కీలకమని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్ రావు, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, డీఈవో వాసంతి, డీఎంహెచ్వో అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభను సందర్శించిన సీపీ

అక్షరదర్బార్, వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా గ్రామసభ ఏర్పాట్లతో పాటు పోలీస్ బందోబస్త్ ను పరిశీలించారు. అనంతరం సభకు వచ్చిన గ్రామస్తులతో పోలీస్ కమిషనర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఎస్ఐ చందర్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

వరంగల్ వెస్ట్ జోన్ పరిధిలోని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది నివాస గృహాలు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును సీపీ అడిగి తెలుసుకున్నారు.





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి కొండా సురేఖ

# అమ్మాయిలకు భద్రత కరువైంది

- వయసుతో సంబంధంలేకుండా అఘాయిత్యాలు
- ఆడ పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి
- జాతీయ బాలికా దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ

అక్షరదర్బార్, వరంగల్ : ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్కరించుకొని శుక్రవారం 41వ డివిజన్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈ కార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. బాలికల్లో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతటా కరువైందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని అమ్మాయిలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు బచావో బేటి పడావో అవగాహన ర్యాలీలో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్ జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేశారు.



పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

# పీడీఎస్ రైస్ పట్టివేత

అక్షర దర్బార్,మహాదేవ పూర్ : అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ స్వాధీన పరుచుకున్నారు. అక్రమంగా మహారాష్ట్రలకు బొలెరో వాహనంలో 10కింటల్లా పిడిఎఫ్ రాయిసును తరలిస్తుండగా ముఖ్యమైన సమాచారం మేరకు తనికెలు నిర్వహించగా బొలెరో వాహనంలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు అయిన వివరించారు నింది తులపై 6a కింద కేసు నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

# ఆత్మీయ భరోసాలో నిబంధనలను తొలగించాలి

## బిఎస్ఎస్ వ్యవస్థాపకులు మారపల్లి క్రాంతి కుమార్

అక్షర దర్బార్,శాయంపేట : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా 2023–24 సంవత్సరంలో పనిచేసిన కూలీలకు మాత్రమే ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ఉన్న నిబంధనను తొలగించాలని బీఎస్ఎస్ వ్యవస్థాపకుడు మారపల్లి క్రాంతి కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలతో అనేక మంది కూలీలు నష్టపోతున్నారని, ప్రభుత్వం మరోసారి ఆలోచించి నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్ఎస్ జిల్లా నాయకులు మారపల్లి విజయ్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి స్వేరోస్ పరామర్శ..

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మంద శ్యామ్ తల్లి మంద సుశీల అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. కాగా, స్వేరోస్ కేంద్ర కమిటీ సభ్యుడు చింత సదానందం స్థానిక స్వేరోస్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పీఆర్ ఏఈపై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మహాదేవపూర్ మండలంలో పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా పని చేస్తున్న రవీందర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పీఆర్ ఏఈ రవీందర్ కాంట్రాక్టర్ల దగ్గర అడ్డగోలుగా దోచుకుని వారికి బిల్లులు చేయ కుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. సుమారుగా 20 మంది కాంట్రాక్టర్లను రెండేళ్లుగా చేసిన పనులకు బిల్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఏఈ రవీందర్ అవినీతిని విచారించి కాంట్రాక్టర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకుంటే ఎమ్మార్పీఎస్ పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# కీలక పత్రాలు సీజ్

- దిల్ రాజు ఇంట్లో ముగిసిన ఐటీ సోదాలు
- ఇల్లు, కార్యాలయంలో ముఖ్యమైన డాక్యుమెంట్లు స్వాధీనం



అక్షరదర్బార్, హైదరాబాద్: నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నాలుగు రోజులపాటు ఆయన నివాసంలో సుదీర్ఘంగా తనిఖీలు చేసిన ఐటీ అధికారులు కీలక డాక్యుమెంట్లను, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు ముగిసిన తర్వాత దిల్ రాజును శ్రీనగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ కార్యాలయానికి తరలించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఐటీ సోదాల్లో కీలక అంశాలను గుర్తించారు. కీలక పత్రాలను సీజ్ చేశారు. కార్యాలయంలో కూడా ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. దిల్ రాజ్ ఇళ్లు, కార్యాలయంతోపాటు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో సీజ్ అయిన పత్రాలను అధికారులు వెరిఫై చేస్తున్నారు. వచ్చిన లాభాలకు కట్టిన ట్యాక్స్‌కు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. అలాగే టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో 55 మంది బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు. టాలీవుడ్‌లో ఎప్పుడూ లేని విధంగా టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ దాడులు చేసింది. గతంలో భారీ బడ్జెట్ సినిమాలు చేసిన ఆదాయం ఎక్కువగా వచ్చిందని ప్రకటించిన నిర్మాతల ఇళ్లలోనే ఐటీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఏకకాలంలో పెద్ద బ్యానర్స్ ఉన్న నిర్మాతలపై ఐటీ శాఖ దాడులు చేయడం హాట్‌టాపిక్‌గా మారింది.

# అర్హులకు సంక్షేమ పథకాలు

## మల్హర్ ఎంపీడీఓ శ్యాంసుందర్



అర్హుల వివరాలు తెలుపుతున్న అధికారి

అక్షర దర్బార్ మల్హర్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఎంపీడీఓ శ్యాంసుందర్, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. నాలుగు పథకాలపై అవగాహన కల్పించి, అర్హుల జాబితాను వెల్లడించారు. అర్హుల పేర్లు జాబితాలో రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ గిరి హరీష్, కార్యదర్శి పెంచాల సతీష్,ఇన్చార్జ్ ఆర్ఐ నరేష్, ఏఈఓ శిరీష,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జక్కల వెంకటస్వామి యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

## 8 మంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

## విచారం వ్యక్తంచేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

అక్షరదర్బార్, ముంబై : మహారాష్ట్ర భండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 8 మంది మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. శుక్రవారం ఉదయం పేలుడు జరిగిందని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్తే వెల్లడించారు. ఎల్‌టీపీ విభాగంలో పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. ఘటన జరిగిన ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక విభాగం సిబ్బంది ఎంతో శ్రమించారు. ప్రమాదంలో 8మంద దుర్మరణం చెందినట్లు సమాచారం. ఘటనపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర సంతాపం తెలిపారు.



# బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుడు కడివెండి సుదర్శన్ చారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారులు బండ్లోజు రమేష్ చారి, క్రిష్ణాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిపై కోడిగుడ్లతో దాడి

హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఘటన

అక్షరదర్బార్, హుజురాబాద్ : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై టమాటాలు, కోడి గుడ్లతో దాడి జరిగింది. హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. కమలాపూర్ లో ప్రభుత్వ అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు సహా నాలుగు పథకాలకు అర్హుల జాబితాను వెల్లడించారు. ఈక్రమంలోనే అర్హుల జాబితా చదువుతూ స్థానిక మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీరాణి గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని గత ప్రభుత్వం జనాలను మోసం చేసిందని, కట్టిన ఇళ్లను కూడా లబ్దిదారులకు అందించలేదని ఆరోపించారు. దీంతో అదే వేదికపై ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడ్డుతగిలారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ సభను అడ్డుకున్నారు.

# ప్రజలకు సేవ చేయడమే నా వృత్తి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్,శాయంపేట : ప్రజలకు సేవ చేయడమే నా వృత్తి అని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భాగంగా శాయంపేట మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభ అవుతుందని వెల్లడించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆరు గ్యారెంటీ ల అమలు చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన అందరికీ సంక్షేమ అందించాలని లక్ష్యంతో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్ గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించి అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర,ఏవో, ఏపీవో అనిత, గంగజమున ఆర్ఐ రమేష్ ఖన్నా, ఎంపీఓ ఏఈఓ ,పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, బాసాని చంద్రప్రకాష్ పాల్గొన్నారు.